LV Prasad Eye Institute

So that all may see

పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో బాలల నేత్ర సంరక్షణా వారం

***అంశం: 'పిల్లలలో శుక్లం'***

హైదరాబాద్, నవంబర్ 15, 2019: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) **నవంబర్ 11 నుంచి 17 వరకూ బాలల నేత్ర సంరక్షణా వారం** నిర్వహిస్తున్నది. ఈ సంవత్సర అంశం "పిల్లలలో శుక్లం". దృష్టి వైకల్యం లేదా అంధత్వంతో జీవిస్తున్న 2.2 బిలియన్ల జనాభాలో ఒక బిలియన్ కన్నా ఎక్కువ కేసులలో అది నివారించబడవచ్చు లేదా ఇప్పటికీ పరిష్కరించబడలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్యూహెచ్వో) దృష్టిపై విడుదలచేసిన మొదటి ప్రపంచ రిపోర్ట్ ప్రకారం ఈ బిలియన్ వ్యక్తులు వారికి అవసరమయిన సంరక్షణను పొందటంలేదు. జీవితంలో దృష్టిని మెరుగుపరచడానికి మరియు ఆంబ్లియోపియా (లేజీ ఐ అభివృద్ధి) తక్కువ చేయడానికి బాల్య శుక్లానికి తొలిదశ చికిత్స ముఖ్యం. నేత్ర సంరక్షణా వారంలో భాగంగా **నవంబర్ 17, ఆదివారం** ఎల్విపిఇఐ ఒక **'అవగాహనా నడక'** నిర్వహిస్తున్నది. నడక ఎల్విపిఇఐ బంజారాహిల్స్ నుంచి ఉదయం 7 గంటలకు ఫ్లాగ్ ఆఫ్ చేయబడుతుంది.

పిల్లలలో శుక్లం పెరుగుదల స్థాయి నిపుణులకు ఆందోళనకు ఒక కారణమయింది. భారతదేశంలో 10,000 జననాలలో ఒకటినుంచి నలుగురు శిశువులలో సంభవిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. కళ్ళల్లో సాధారణ లెన్సులు పారదర్శకంగా ఉంటాయి. ఏవిధమైన ఇబ్బందిలేకుండా కంటిలోనికి కాంతి ప్రసరించడానికి అనుమతిస్తుంది. శుక్లం విషయానికి వస్తే, ఈ సాధారణ "క్రిస్టలైన్" లెన్స్ పూర్తిగా లేదా పాక్షికంగా అపారదర్శకం అవుతుంది.

"పుట్టుకనుంచీ శుక్లం ఉన్నప్పుడు, దానిని జన్మసిద్ధ శుక్లం అంటారు. పుట్టిన 12 నెలల తరువాత శుక్లం అభివృద్ధిచెందితే, దానిని అభివృద్ధి శుక్లం అంటారు. ఇది ఒక కన్ను లేదా రెండు కళ్ళల్లో ఉండవచ్చు. ఇది వంశపారంపర్యం కావచ్చు లేదా అప్పుడప్పుడూ రావచ్చు లేదా ఇతర అంతర్లీన సాధారణ వ్యాధులవలన రావచ్చు. 27% కేసులలో ఇది కంటిలో వేరే ఇతర లోపాలవలన సంభవిస్తుండగా, 22% కేసులలో ఇది పిల్లలలో ఇతర అంతర్లీన ఆరోగ్య సమస్యలవలన (శారీరిక అసాధారణతలు) వస్తుంది. అధ్యయనాల ప్రకారం, పిల్లల కేసులలో 41% క్రమబద్ధ పరీక్షలద్వారా శుక్లం నిర్ధారణ జరుగుతుంది. అందుకనే పిల్లలకుకూడా వివరమైన వార్షిక కంటిపరీక్ష చేయడం ఎంతో సిఫార్సు చేయబడుతున్నది. కంటిలో తెల్లని రూపం (ల్యుకోకోరియా, మెల్లకన్ను మరియు కనుగుడ్డు అప్రయత్నంగా కదిలిపోవడం పిల్లలలో శుక్లం ముఖ్య లక్షణాలు" అంటున్నారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని చైల్డ్ సైట్ ఇన్స్టిట్యూట్ కన్సల్టెంట్ డా ఉప్పల్ గాంధీ.

LV Prasad Eye Institute

"పిల్లలలో నివారించగల దృష్టి వైకల్యానికి అత్యంత ముఖ్య కారణాలలో శుక్లం ఒకటి. అభివృద్ధి చెందుతున్న దృష్టి వ్యవస్థకు నిర్మాణాత్మక సంవత్సరాలు మరియు బాల్యంలో సముచితమైన దృష్టి ప్రేరకం అవసరమవుతుంది. శుక్లం (బైలేటరల్ లేదా యూనీలేటరల్) లేదా కళ్ళు బలహీనమవడం (యాంబ్లియోపియా లేదా లేజీ ఐ) వలన ప్రభావితమయితే, బిడ్డ విద్య మరియు మానసిక అభివృద్ధి ప్రభావితం కావచ్చు," అంటారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని చైల్డ్ సైట్ ఇన్స్టిట్యూట్ అధిపతి డా రమేష్ కెకున్నయ్య.

శుక్లం ఉన్న పిల్లలలో 50% మంది శస్త్రచికిత్సకు ఆలస్యంగా తీసుకురాబడతారని మన దేశంనుంచి డేటా సూచిస్తున్నది. ఆలస్యంగా గుర్తించడం మరియు చికిత్సకు తల్లితండ్రులలో అవగాహన లేకపోవడం మరియు ప్రత్యేక కేంద్రాలకు పరిమిత సౌలభ్యతలు కారణాలు. అవగాహన రూపొందించడంద్వారా సమాజానికి కంటి సమస్యగురించి తెలియజేయడానికి మరియు పాల్గొనడానికే ఈ నడక.

### ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 181 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**


డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 68102444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org వెబ్-సైట్: www.lvpei.org